బృందావనమెందుకు
యమునాతటమెందుకు
నా ముందర నువ్వుంటే
నందనవనమెందుకు

౧. వేణుగానమెందుకు
అమృతపానమెందుకు
మనసులోన నీవుంటే
మరోధ్యానమెందుకు

౨. తాజమహలు యెందుకు
రోజాపూవులెందుకు
మన ప్రేమే మనకుంటే
మరో గాధ యెందుకు

౩. లైలా కథ యెందుకు
మజ్నూ వ్యథ యెందుకు
మన జంటే విడకుంటే
మరో జంట యెందుకు